


బహుజనుల సేవకుడు..
**బెజ్జంకి పూర్ణాచారి**
- ప్రజలకు నిరంతర సేవ .. సంపాదన కాదు.. సేవే ముఖ్యం
- బలహీనవర్గాల అభ్యున్నతే ధ్యేయం
- ప్రధాని నరేంద్రమోదీ స్ఫూర్తితో ప్రజాసేవ
- వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు..



# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 114
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
జనవరి 24, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




8లో..

## తల్లుల సన్నిధిలో అక్కలు

- సంప్రదాయపద్ధతిలో స్వాగతం పలికిన పూజారులు
- సమ్మక్క-సారలమ్మలకు మొక్కులు చెల్లించిన మంత్రులు సీతక్క, సురేఖ



2లో..

## ఆత్మవిశ్వాసంతో అడుగులు వేయాలి

- ప్రపంచంలో కల్మషం లేనిది తల్లి ప్రేమ ఒక్కటే
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



8లో..

## నేను బచ్చా అయితే.. నువ్వు లుచ్చానా..!

రేవూరిపై మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఫైర్

అంబేద్కర్ సెంటర్ లో తేల్చుకుందామంటూ సవాల్



2లో..

## ఘనంగా ఎంపీ రవిచంద్ర జన్మదిన వేడుకలు

ఆలు బిర్యాని ప్యాకెట్ల పంపిణీ | భద్రకాళి గుడిలో ప్రత్యేక పూజలు




వివరాలు2లో..

# డివిజన్లలో.. అయోమయం

- బీఆర్ఎస్ కార్పొరేటర్లపై చిన్నచూపు
- వారికి తెలియకుండానే అభివృద్ధి పనులు
- టెండర్ల జారీలోనూ ఇష్టారాజ్యం
- అయోమయంలో కారు పార్టీ నేతలు
- అధికారిక సమావేశాల్లోనూ ప్రొటోకాల్ ఉల్లంఘన
- పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం



వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్లలో చేపడుతున్న అభివృద్ధి పనులపై అయోమయ పరిస్థితి నెలకొంది. స్థానిక కార్పొరేటర్లకు తెలియకుండానే వివిధ పనులకు టెండర్లు పిలువడం, కాంట్రాక్టర్ కు పనులు అప్పగించడం వివాదాస్పదంగా మారుతోంది. డివిజన్లలో అభివృద్ధి పనులను పర్యవేక్షించాల్సిన బాధ్యత స్థానిక కార్పొరేటర్లపైనే ఉన్నప్పటికీ వారిని పరిగణలోకి తీసుకోక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మేయర్, అధికారులు కుమ్మక్కై ప్రజల అవసరాలను పక్కనబెట్టి పైసలు వచ్చే పనులకే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు ఫిర్యాదులొస్తున్నాయి. ఈ పరిస్థితి అధికార కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఉన్న డివిజన్లలోకంటే బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఉన్న డివిజన్లలోనే ఎక్కువగా ఉన్నట్లు స్థానిక కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలను పక్కనబెట్టి అభివృద్ధికి బాటలు వేయాల్సిన బల్దియా పాలకవర్గం పక్షపాతంతో వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారిక కార్యక్రమాల్లో కూడా ప్రొటోకాల్ పాటించకుండా బీఆర్ఎస్ కార్పొరేటర్లపై చిన్నచూపు చూస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు బీఆర్ఎస్ కార్పొరేటర్లు సిద్ధమవుతున్నారు.

- వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి



# డివిజన్లలో అయోమయం

- బీఆర్ఎస్ కార్పొరేటర్లపై చిన్నచూపు
- వారికి తెలియకుండానే అభివృద్ధి పనులు
- టెండర్ల జారీలోనూ ఇష్టారాజ్యం
- అయోమయంలో కారు పార్టీ నేతలు
- అధికారిక సమావేశాల్లోనూ ప్రొటోకాల్ ఉల్లంఘన
- పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం

**వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి :** డివిజన్లలో ప్రజల అవసరాలను గుర్తెరిగి పనులుచేయించాల్సిన బాధ్యత స్థానిక కార్పొరేటర్లపైనే ఉంటుంది. నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటున్న వారిని స్థినిక సమస్యలపై పూర్తి అవగాహన ఉంటుంది. ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను అనుసరించి ప్రజలకు అత్యవసరం ఏది ఉంటే వాటిని గుర్తించి ముందుగా అలాంటి పనులకు ప్రాధాన్యం ఇవ్వడం పరిపాటిగా సాగుతోంది. అయితే నేడు వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో పరిస్థితులు వేరుగా ఉన్నాయి. స్థానిక సమస్యలు, ప్రజల అవసరాల గురించి అధికారులకు, పాలకవర్గ పెద్దలకు ఎలాంటి సంబంధం లేకుండా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

**అయోమయం..**

వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్లలో అయోమయ పరిస్థితి నెలకొందన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల అవసరాలకోసం పనులు చేయకుండా పర్సంటేజీలు వచ్చే పనులకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక ప్రజలకు..ఆ డివిజన్ కార్పొరేటర్ కు కూడా తెలియకుండానే పనులు చేపట్టడం వివాదాస్పదంగా మారుతోంది. స్థానిక కార్పొరేటర్ ప్రమేయం లేకుండానే టెండర్లు పిలువడం, కాంట్రాక్టర్ కు పనులు అప్పగించడం చకచకా జరిగిపోతున్నాయని విమర్శిస్తున్నారు. దీంతో ప్రజలకు అవసరం లేని పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తూ అత్యవసరమున్న పనులను గాలికి వదిలేస్తున్నారని పలువరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించేలోపే పనులను ముగించుకొంటున్నారని మండిపడుతున్నారు. స్థానిక కార్పొరేటర్ల ప్రమేయం లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు పూర్తి చేస్తున్నారంటున్నారు. దీంతో అభివృద్ధి పనులు కొద్ది రోజులకే శిధిలావస్థకు చేరుకుంటున్నాయని విమర్శిస్తున్నారు.

**ప్రొటోకాల్ ఉల్లంఘనపై ఫిర్యాదు..**

ప్రొటోకాల్ ఉల్లంఘించిన మహానగర పాలక సంస్థ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణికి ఫిర్యాదు చేశారు. డివిజన్ లో బుధవారం మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా నిరుపేదలకు రూ.5కే మద్యాహ్నం భోజనం సమకూర్చే అన్నపూర్ణ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, సీఎంహెచ్ఓ రాజిరెడ్డి, ఎంహెచ్ఓ రాజేష్ లతో పాటు అనేకమంది అధికారులు పాల్గొన్నారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో బ్యానర్ పై స్థానిక కార్పొరేటర్ ఫొటో పెట్టకపోవడంపై మరుపల్ల రవి అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రొటోకాల్ ఉల్లంఘనపై మేయర్ గుండు సుధారాణి, సీఎంహెచ్ఓ, ఎంహెచ్ఓలను ప్రశ్నించినా సమాధానం రాలేదన్నారు. ప్రతిపక్ష పార్టీ కార్పొరేటర్ అయినందునే బ్యానర్ పై తన ఫొటో లేకుండా చేసి తనను అవమానపర్చారన్నారు. ప్రొటోకాల్ ఉల్లంగించిన అధికారులు, డివిజన్ అభివృద్ధి పనులు చేయిస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని మరుపల్ల రవి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణిని కోరారు.

# ఆత్మవిశ్వాసంతో అడుగులు వేయాలి

- ప్రపంచంలో కల్మషం లేనిది తల్లి ప్రేమ ఒక్కటే
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పురుషులతో మహిళలు అన్ని రంగాల్లో సమానంగా దూసుకెళ్తున్న ఈ సమాజంలో మహిళలు తమ పట్ల తాము ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారిని జయంతి ఆధ్వర్యంలో జరిగిన భేటీ బచావో.. భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలు, జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్యతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలను వంటింటికే పరిమితం చేసే భావనను తొలగించి బాల్యం నుంచే బాలికలు అన్నింటిలో రానించగలరనే నమ్మకాన్ని కల్పించాలన్నారు. వరంగల్ జిల్లా అంటే రాణి రుద్రమదేవి పౌరుషం, పోరాట పటిమకి నిదర్శనం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. జిల్లాలో పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అన్ని ప్రధాన పదవుల్లో మహిళలే ఉన్నారని గుర్తు చేశారు. అదే విధంగా రాజకీయంగా కూడా జిల్లాలో మహిళలే అధికమన్నారు. బాలికలకు సమాజంలో జరుగుతున్న రుగ్మతలపై ప్రత్యేక అవగహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రపంచంలో కల్మష్మం లేని ప్రేమ కేవలం అమ్మ దగ్గరే ఉంటుందన్నారు. మానవ సృష్టిలో మహిళలే కీలకమన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఈసీ మెంబర్ ఈవి.శ్రీనివాస్ రావు, స్థానిక కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి, డీఈఓ వాసంతి, డీఎంహెచ్ ఓ అప్పయ్య, ఆర్ జేడీ తదితరులు పాల్గొన్నారు.



## జవాబుదారీగా వ్యవహరించాలి

**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** పోలీసులు ప్రజలకు దవాబుదారీగా వ్యవహరించాలని, వారి సమస్యల పరిష్కారంలో కీలక భూమిక నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. వరంగల్ వెస్ట్ జోన్ పరిధిలోని వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలతో పాటు సిబ్బంది నివాసగృహాలు, సర్కిల్ ఇన్ స్పెక్టర్ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును సీపీ అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదు చేసేందుకు వచ్చే వారికి పోలీసులు సహకరించాలన్నారు. వివిధ సమస్యలపై వచ్చే వారితో కొద్ది సేపు మాట్లాడడం ద్వారా వారికి పరిష్కార మార్గం చూపడం తేలిక అవుతుందన్నారు.

**గ్రామ సభ సందర్శన..**

వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ సభను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సభ ఏర్పాట్లతోపాటు పోలీస్ బందోబస్త్ ను సీపీ పరిశీలించారు. అనంతరం సభకు వచ్చిన గ్రామస్తులతో ఆయన ముచ్చటించారు. వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ రావు, ఎస్ఐ చందర్, ఎంపీడీఓ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ రవిచంద్ర జన్మదిన వేడుకలు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలను శుక్రవారం పోచంమైదాన్ జంక్షన్ లో వద్దిరాజు రవిచంద్ర యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్ కేక్ కట్ చేసి సుమారు 300 మందికి ఆలు బిర్యాని ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొలుగొడ్డు శ్రీనివాస్, పుష్ప తలయ, ఉమ్మడి వరంగల్ జిల్లా జై గౌడ సంఘం అధ్యక్షులు మార్క రవి గౌడ్, వద్దిరాజు రవిచంద్ర యువసేన సభ్యులు ఏరుకొండ వినయ్, శారు, బోల్లోజు శ్రీనివాస్, ఎండి షారూక్, వాంకుడోత్ తరుణ్, వెంకటేష్, అరవింద్, మణికంఠ, ఎండీ అబ్బాస్, వినయ్, మహేష్ సంతోష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 'సంవిధాన్ గౌరవ్ అభియాన్'

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** భారతీయ జనతా పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం 'సంవిధాన్ గౌరవ్ అభియాన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పాల్గొని ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పెద్ది మహేందర్ రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్స్ దాసరి రాజు, మేకల హరిశంకర్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెద్ది కిషన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గుర్రాల చంద్రమౌళి, ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పరులపల్లి రాజకుమార్, బీజేపీ సీనియర్ నాయకులు దాది మధుసూదన్, గంట సత్యం, వెంగళ శ్రీనివాస్, ఉప్పుల సురేందర్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు కుంభకర్ సాయి, మారం కుమారస్వామి, మారం రాజేష్, శంకర్, మహేందర్, యటకల రమేష్, పిట్టల రవీందర్, బతిని సుమన్, తాళ్ళపల్లి సంపత్, చొక్కాం మహేందర్, రామిశెట్టి అశోక్ పాల్గొన్నారు.

# ఇది నిజమైన ప్రజా ప్రభుత్వం

◆ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి
◆ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గెలిచినా నాటి నుంచి నిత్యం ప్రజల్లోనే ఉంటున్నామని, ప్రజా పాలన అందిస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా 10వ డివిజన్ రాయపుర, 57వ డివిజన్ గోకుల్ నగర్ లో, 58వ డివిజన్ ఎన్జీఓఎస్ కాలనీ, 6వ డివిజన్లలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సహాయ కేంద్రాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల మాదిరిగా ముందుకు సాగిస్తున్నామన్నారు. నాడు ఎన్నికల హామీలలో భాగంగా ఆరు గ్యారెంటీలను ప్రజలకు ఇచ్చిన మాదిరిగానే ఇప్పటికే ఉచితంగా బస్, 500 లకే గ్యాస్ పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలులో ఉన్నాయని గుర్తు చేశారు. మిగిలిన హామీలము నేడు ఎంతో ఘనంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామంలో కానీ, పట్టణం కానీ లేదన్నారు. నిజమైన అర్హులకు తప్పకుండా పథకాలు అమలు జరుగుతాయని అనర్హులు, ప్రతిపక్ష పార్టీలు గొడవలు చేయాలనీ చూస్తున్నారని ప్రజలే వాళ్ళకి సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. అర్హులకు పేరు నమోదు కాకుంటే ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు, ఈ ప్రక్రియ నిరంతరం అని గుర్తు చేశారు. ఈ నెల 26 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లను అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పూరీ ఠాకూర్ జయంతి



**వరంగల్ వాయిస్, రంగశాయిపేట :** బీహార్ మాజీ ముఖ్యమంత్రి కార్పూరీ ఠాకూర్ జయంతిని పురస్కరించుకొని రంగశాయిపేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో బీసీ మేధావుల వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ మేధావుల వేదిక కన్వీనర్ మండల పరశురాములు మాట్లాడుతూ, కార్పూరీ ఠాకూర్ తన జీవితాన్ని దిగువ స్థాయి ప్రజల సేవలకు అంకితం చేసిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. కార్పూరీ ఠాకూర్ అనేక సుదీర్ఘ పోరాటాల ద్వారా కార్మిక సంఘాల కోసం, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని త్యాగం చేశారని, బీసీలకు రాజకీయాలలోనే కాకుండా ఉద్యోగాల్లో కూడా రిజర్వేషన్లు లేని పక్షంలో సమానత సాధ్యం కాకపోతుందన్న నమ్మకం ఆయనకు ఉన్నదని పేర్కొన్నారు. బీసీ కమ్యూనిటీ నాయకుడు ధర్మపురి రాజగోవిందు మాట్లాడుతూ, బీసీలకు రాజకీయాల్లో వాటా అనేది అత్యంత కీలకమని, రాజకీయ శక్తి లేకుండా బీసీల అభివృద్ధి సాధ్యం కాదని వివరించారు. రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బీసీ కమ్యూనిటీకి స్థానిక సంస్థలు, అసెంబ్లీ, పార్లమెంట్ స్థాయిలో వాటా నిర్దేశించాలంటూ డిమాండ్ చేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ బీసీ నాయకులు ముందుకు వచ్చి పోటీ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పూరీ ఠాకూర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ కమ్యూనిటీ ఆర్గనైజర్ యేలుగు సుజాత, ఏఎన్ఎంలు విజయ, విజయలక్ష్మి, ఫార్మసిస్ట్ సతీష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అర్హులకు అందకుంటే ఆందోళనలు తప్పవు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభలలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాల లిస్టులలో పేరు రాని వాళ్లు మళ్లీ దరఖాస్తులు పెడుతున్నారని వాటన్నిటి పరిశీలించి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అమలు జరపాలని లబ్ధిదారులను కుదించే ప్రయత్నం చేయడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొదలైన పథకాలకు అనేక సార్లు దరఖాస్తులు పెట్టుకున్న వారు తమ పేర్లు రాకపోయే సరికి ఆందోళనలో ఉన్నారన్నారు. ఇప్పుడు పెట్టుకున్న దరఖాస్తులైన కాలయాపన చేయకుండా యుద్ధ ప్రాతిపదికన పరిశీలించి త్వరగా మంజూరు చేయాలన్నారు. పథకాలను రాజకీయాలకు అతీతంగా అమలు పరచాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో పేదలకు అన్యాయం జరిగితే పోరాటాలు ఉధృతం అవుతాయని వెంకట్రాములు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలిస్తాం

➲ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, గణపురం :** అర్హులందరికీ అన్ని సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భరోసా ఇచ్చారు. గణపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన గ్రామసభకు ఎమ్మెల్యే జీఎస్సాఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో తమ పేర్లు లేవని ఎవరు నిరుత్సాహ పడరాదన్నారు. మలి విడతలో చాలామంది అర్హులకు ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రేషన్ కార్డు లేని వారందరికీ త్వరతగతిన ఇస్తామన్నారు. గణపురం మండలంలో ప్రస్తుతం రూ.500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు జరిపిస్తున్నామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వివరించారు. మాట సభ జరుగుతుండగా మధ్యలో కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వచ్చారు. ఆయనను ఎమ్మెల్యే జీఎస్సాఆర్ సాదరంగా వేదికపైకి ఆహ్వానించారు. కూనంనేని మాట్లాడుతూ మనకు తక్కువ మంది ఎమ్మెల్యేల్లో అత్యధిక జనం ఉన్న గొప్ప ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అని మెచ్చుకున్నారు. సత్తన్నది గొప్ప వ్యక్తిత్వం అని ఇంత మంచి ఎమ్మెల్యేను మీరెప్పుడు చూసి ఉండరని ప్రజలను ఉద్దేశించి అన్నారు. కమ్యూనిస్టు ఎమ్మెల్యేగా తాను ఇలా చెప్పకూడదని, అయితే ప్రజలు ఆయన చేసిన అభివృద్ధి పనులను చెప్పుకుంటుంటే తాను కూడా ఆనందానికి గురై సత్తన్నను శభాష్ అనక తప్పడం లేదన్నారు. సింగరేణి ఆర్టీసీ కార్మికులకు రేషన్ కార్డులు ఇవ్వాలని, స్వల్ప పెన్షన్ తీసుకుంటున్న సింగరేణి, ఆర్టీసీ కార్మికులకు రేషన్ కార్డులు ఇవ్వాలని, జిల్లా ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షుడు బోనాల రాజమౌళి ఎమ్మెల్యే కు ఒక మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవి, స్పెషల్ ఆఫీసర్ కుమారస్వామి, తహసీల్దార్ ఎం.సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్, కాంగ్రెస్ నాయకులు ఆర్ రాజేందర్, శంకర్, కుమార్, కె.శ్రీనివాస్, చోటేమియా, మల్లికార్జున్, ఎం.శివశంకర్, వి.అశోక్, పంచాయతీ కార్యదర్శి విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాలలో రాణించాలి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బాలికలు ఆకాశమే హద్దుగా భావిస్తూ అన్ని రంగాలలో రాణించాలని, సమాజంలో ఎదురయ్యే అనేక సమస్యలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని జీవితంలో స్థిరపడాలని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. "జాతీయ బాలికా దినోత్సవం" సందర్భంగా శుక్రవారం హనుమకొండ సెంట్ పీటర్స్ పాఠశాల కరస్పాండెంట్ గోపు జైపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాలికలు ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, ఆత్మ రక్షణ పట్ల తగు శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని హితవు పలికారు. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉక్కు సంకల్పంతో బాలికలు జీవితంలో అభివృద్ధి చెందాలని, వారి ఉన్నత స్థాయికి చేరుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. "ఆడపిల్లలను బ్రతకనిద్దాం... ఆడపిల్లలను ఎదగనిద్దాం" అంటూ చేసిన నినాదాలతో పాఠశాల మ్రోగింది.

## టెన్నికాయిట్ పోటీల ఎంపికలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హైదరాబాద్ జిల్లాలో జనవరి 26 నుంచి జరిగే 41వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల టెన్నికాయిట్ పోటీల ఎంపికలు హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో జరిగాయి. ఈ ఎంపికలకు సుమారు 50 మంది బాలికలు 50 మంది బాలురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టెన్నికాయిట్ వరంగల్ జిల్లా కార్యదర్శి గోకారపు శ్యాం కుమార్, హనుమకొండ జిల్లా టెన్నికాయిట్ కార్యదర్శి అల్వాల రాజ్ కుమార్, కోశాధికారి జహూర్, వివిధ జిల్లా నుంచి వచ్చిన పీఈటీలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా మేకల వెంకటేశ్వర్లు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మాజీ శాసనసభ్యుడు గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ రూరల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశానుసారం క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శాయంపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కొప్పుల గ్రామ శాఖ అధ్యక్షుడిగా మేకల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా మామిడి శంకర్లను ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, మనోహర్ రెడ్డిలు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో శాయంపేటలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కమిటీలు వేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లతా-లక్ష్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మారేపల్లి మోహన్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మేకల శ్రీను, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ మొహిద్దిన్, మాజీ సర్పంచ్ లు అరికల్ల ప్రసాద్, నాయకులు కరుణ్ బాబు, అట్ల రమేష్, అట్ల తిరుపతి, పసునూటి రాజయ్య, మామిడి భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని గూడెప్పాడ్ గ్రామానికి చెందిన వంగర వసంత ఇటీవల అనారోగ్య సమస్యతో మృతి చెందారు. విషయం తెలుసుకొని వారి దశదిన కర్మకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసరు విజయచందర్ రెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బలవంతుల రాజు, బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, అల్లె మహేందర్, వంగర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అర్హులకు అందజేయాలి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ అధిష్టానం పూర్తిగా విఫలమైందని పర్వతగిరి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తనదైన శైలిలో మాట్లాడారు. గ్రామసభలలో కాంగ్రెస్ నాయకులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారని ఎగతాళి చేశారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా తదితర పథకాల ఎంపికలో కాంగ్రెస్ కార్యకర్తల పేర్లు నమోదు చేస్తున్నారని, దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. అసలైన అర్హులకే పథకాలు వర్తింపజేయాలని కోరారు. ఆరు గ్యారంటీలపై ప్రజల్లో ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ యుగంధర్ రావు, మాజీ సర్పంచులు చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, బానోతు వెంకన్న, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు బరిగల విజయ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం

## మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక మున్సిపల్ పరిధిలోని మాదారం స్కూల్ లో ప్రజా పాలన ప్రభుత్వం పథకాల అమలుకు 9, 10, 11, 21 వార్డు సభలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ విచ్చేసి మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూస్తామన్నారు. లిస్టుల పేర్లు లేని వారు, మళ్లీ ఈరోజు అప్లై చేసుకోండి, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.సుష్మ, మున్సిపల్ కౌన్సిలర్స్ బెజ్జంకి పూర్ణాచారి, పసుల లావణ్య, ఆర్పీ జయంత్ లాల్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, పరకాల తహసీల్దార్ ఏ.వెంకట భాస్కర్, ఆర్ఐ దామోదర్, అగ్రికల్చర్ ఏఈఓ శైలజ, మున్సిపల్ ఆర్ఓ రఘు, మున్సిపల్ ఆర్ఐ రవి, మెప్మా టీఎంసీ–టీ సతీష్, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, ఆర్పీలు, అలాగే నాలుగు వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరిని విమర్శిస్తే పుట్టగతులుండవు

- అవినీతి చక్రవర్తి తాటికొండ రాజయ్య
- విమర్శలు మానుకో.. లేకుంటే ప్రజలే తరిమికొడతారు



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** అభివృద్ధి ప్రదాత నిత్యం ప్రజల కోసం అందుబాటులో ఉండే మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శిస్తే నీకు పుట్టగతులు ఉండవని స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలోనే తాటికొండ రాజయ్య చరిత్ర ప్రజలందరికీ తెలుసని వారు అన్నారు. అవినీతి చక్రవర్తి రాజయ్య అని, రాసలీలల రాజయ్యను ప్రజలు తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్, మంద రమేష్, జిల్లా యువజన అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్, గౌరిగి రవి, మార్కెట్ డైరెక్టర్ ఎండీ భాష్మియా, కడారి రవి, బిర్రు మధు, తాటికొండ వెంకటేష్ యాదవ్, ఎండీ ఇబ్రహీం, వెంకట్ రెడ్డి, కడారి నాగేష్, అడ్డూరి శ్రీనివాస్, రంగు రాజు, చెంచు రమేష్, గుడి రాంరెడ్డి, లింగాల జోగారెడ్డి, గడ్డమీది కిరణ్ గౌడ్, రాంబాబు అన్న యువసేన అధ్యక్షుడు వడ్లకొండ శివప్రసాద్, బొమ్మెన భరత్, ఎండీ అబ్బు, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రంగశాయిపేటలో శుక్రవారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులుగా ఏ.అక్షర, డీఈఓగా ఎం.సాత్విక్, ఎంఈఓగా ఎం.కారుణ్య శ్రీ, ఏపీపీ చైర్ పర్సన్ గా బీ.లాస్య, ఉపాధ్యాయులుగా ఆర్.నిఖిత, అర్షియా, నిత్యశ్రీ , రఘు, వర్షిత్, కాజల్ చౌహాన్, వర్షిత , గౌరీశ్వర్, సాయిప్రియ, కె.లక్ష్మిప్రసన్న, సీహెచ్.ఈశ్వర్, మైథిలి అఖిల, మహిత, అర్బాజ్, సాయి వరుణ్, శశాంక్, సంతోష్ తదితరులు వ్యవహరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు యూ.అశోక్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందన్న కొఠారి వ్యాఖ్యలు అక్షర సత్యమన్నారు. పాఠశాలల్లో స్వయం పరిపాలనా దినోత్సవం నిర్వహించటం వలన విద్యార్థులు మంచి పరిపాలనా అనుభవం కలుగుతుందన్నారు. మంచి పౌరులుగా ఎదుగుతారని, అదే సమయంలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులకున్న అంకిత భావం, చిత్తశుద్ధి అర్థమవుతుందని ఉపాధ్యాయులు చెప్పేది మన మంచికే అని తెలుసుకుంటారన్నారు. తరగతి గదిలో ఎలా వ్యవహరించాలో నేర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగటానికి ఈ కారక్రమం తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.వీరాచారి, సీహెచ్.ప్రవీణ్ కుమార్, టి.సునిల్ కుమార్, టి.జ్యోతి, ఎన్.మాధవి, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు .

# గందర గోళంగా గ్రామ సభలు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని తాడిచెర్ల, వల్లెంకుంట,పెద్ద తూండ్ల, రుద్రారం గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన గ్రామ సభలు జరుగగా పలు గ్రామాల్లో నిజమైన లబ్ధిదారుల పేర్లు జాబితాలో లేవని అనర్హులను జాబితాలో చేర్చారని ప్రజలు ఆందోళన చేశారు. గ్రామ సభల్లో రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆమోదం తెలుపగా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల జాబితాలపై తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు ఎదురయ్యాయి. వల్లెంకుంట గ్రామంలో అనర్హులకు పథకాలు మంజూరయ్యాయని ప్రజలు అధికారులను నిలదీశారు. పథకాల అమలు తీరుపై అధికారులకు కూడా స్పష్టమైన అవగాహన లేకపోవడంతో వారు ప్రజలకు సరైన సమాధానం చెప్పలేక జాబితాలో పేరు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, వాటిని పరిశీలించి ఆమోదిస్తామని తెలిపారు. రుద్రారంలో జరిగిన గ్రామ సభకు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ హాజరై జాబితాలో పేరు లేని లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్యామ్ సుందర్, తహసీల్దార్ రవి కుమార్, ఏవో శ్రీజ, ఎంపీఓ విక్రం కుమార్, ఏపీవో హరీష్, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఏఈవోలు, రెవెన్యూ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులను గుర్తించమంటే అరెస్టులా..!

➲ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో రెండు రోజులు అధికారులు గ్రామసభ నిర్వహించారు. అర్హులను గుర్తించమని అడిగిన బీఆర్ఎస్ నాయకులు పసుల రత్నాకర్, సకినాల రవీందర్ లను పోలీసులు అదుపులోకి తీసుకొని గ్రామసభ అనంతరం వదిలేశారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ మండిపడ్డారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో చేర్చాలని అడిగినందుకు అరెస్టు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు పసుల రత్నాకర్ మాట్లాడారు. పెద్దంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్లు గురువారం ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారని అందులో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో లేకపోవడంతో అధికారులను నిలదీశామని తెలిపారు. దీంతో తిరిగి శుక్రవారం గ్రామసభ నిర్వహించారన్నారు. గ్రామ సభకు రాకుండా పోలీసులు పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లి, గ్రామసభ అనంతరం వదిలి పెట్టారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, అధికారులు కలిసి అక్రమ అరెస్టు చేస్తే సహించేది లేదన్నారు. పథకాలాన్ని కాంగ్రెస్ నాయకులకే వర్తిస్తాయని ప్రశ్నించారు. పెద్దంపల్లి గ్రామంలో తిరిగి సర్వే నిర్వహించి అర్హులను గుర్తించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పేదలకు ఇందిరమ్మ ఇంత జాబితాలో చేర్చకుండా నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి పై, ఎంపీడీవో పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపీడీవోను అర్హులను గుర్తించాలని అడిగినందుకు నాపై అగ్రహం వ్యక్తం చేశాడని పసుల రత్నాకర్ పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో పై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, బండి రమేష్, నాయకులు గోగుల చంద్రకర్ రెడ్డి, జలంధర్, తడక శ్రీకాంత్, సకినాల రవీందర్, గుర్రం రమేష్, వజ్జీరు నివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జాపై చర్యలు తీసుకోవాలి

## ◆ కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో 107 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమం ఉవ్వెత్తున లేస్తుందని కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు. శుక్రవారం 107 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి కబ్జాను పరిశీలించారు. 107 సర్వే నెంబర్ గల 1.34 గుంటల ప్రభుత్వ భూమిని అక్రమించుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బీమా నాయక్ తో కలిసి శుక్రవారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ ఎదురుగా కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ అక్రమ కట్టడాలను సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ గత నెల రోజులుగా ఎల్ హెచ్ పీఎస్ నేతలు బీమా నాయక్ చేస్తున్న పోరాటానికి కనీసం అధికారులు స్పందించకపోవడం అంటే ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే అన్నారు. ప్రభుత్వ భూమి కబ్జాపై కన్నెర్ర చేసిన డాక్టర్ వివేక్ ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బీమా నాయక్ పోరాటానికి పూర్తి మద్దతు తెలియజేశారు. ఒకవైపు ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు లేక పట్టా భూముల్లో నిర్మాణం చేస్తూ పేద కుటుంబాలు ఇబ్బంది పడుతుంటే-ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కబ్జాదారులకు సహకరిస్తున్న రెవెన్యూ అధికారులపై, ప్రభుత్వంపై హైకోర్టులో రిట్ పిటిషన్ వేసి కోర్టుకు ఈడుస్తామని హెచ్చరించారు. ఒకవేళ ప్రభుత్వ భూమి అని తేలితే ఓం నారాయణపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎల్ హెచ్ పీఎస్ చేస్తున్న పోరాటం తప్పు ఐతే నేనే వారి మీద కేసు పెడతానన్నారు. తక్షణమే బేషరతుగా రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేకుంటే 30న ఎల్ హెచ్ పీఎస్ చేపట్టిన దీక్షకు మద్దతు ఇచ్చి అధిక సంఖ్యలో జన సమీకరణ చేసి ఉద్యమాన్ని ఉద్యతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ జిల్లా ప్రధాన సలహాదారుడు బాణోత్ విష్ణు నాయక్, ఎల్ హెచ్ పీఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్, ఎల్ హెచ్ పీఎస్ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడు సోమోజీ నాయక్, కురవి మండల అధ్యక్షుడు శ్రీను నాయక్, గార్ల మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, మోతీలాల్ నాయక్, కిసాన్ పరివార్ 7 మండలాల ఇంచార్జి లు ఏడెల్లివెంకన్న, వెంకటేశ్వర్లు, రాములు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో సంపూర్ణ ఆరోగ్యం

## డ్రగ్ఇన్స్పెక్టర్ బాలకృష్ణ



**వరంగల్ వాయిస్, జనగామ :** ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే ప్రతి ఒక్కరూ తరచుగా రక్త దానం చేయడం అలవాటు చేసుకోవాలని జనగామ డ్రగ్ ఇన్ స్పెక్టర్ ఏ.బాలకృష్ణ అన్నారు. ఆల్ ఇండియా కెమిస్ట్స్ అండ్ డ్రగిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్నాథ్ లక్ష్మీబాయి సకారామ్ షిండే 75వ జన్మదినోత్సవం సందర్భంగా భారత దేశ వ్యాప్తంగా నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వప్న ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ రక్తదానం చేసిన దాతలను ఆయన అభినందించారు. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని శుద్ధి జరిగి ఆరోగ్యవంతంగా ఉంటామని, యువకులలో ఉన్న అపోహలు తొలగించుకోవాలని ఆయన సూచించారు. కెమిస్ట్స్ అసోసియేషన్ కార్య నిర్వహకులచే మొదలైన నేటి శిబిరంలో 88 యూనిట్ల రక్తదానం చేసినట్లు రక్తనిధి అధికారి డా.పి.కరుణాకర్ రాజు తెలిపారు. రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు, ఐఎంఏ వైద్యులు పాల్గొన్న ఈ శిబిరంలో వైద్య ప్రముఖులు డా.పి. సుగుణాకర్ రాజు, ఐఎంఏ జనగామ అధ్యక్షుడు డా.జే. బాలాజీ, రక్త నిధి సహాయ వైద్యాధికారి డా.పేర్వారం దివ్య, రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా కార్యదర్శి కన్న పరశురాములు, కెమిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మెరుగు దేవరాజ్, కార్యదర్శి యాంసాని క్రిష్ణ, కోశాధికారి దోర్నాల వెంకటేశ్వర్లు, కెమిస్ట్స్ అసోసియేషన్ జనగామ పట్టణ కమిటీ అధ్యక్షుడు బి.ఆంజనేయులు, కార్యదర్శి బుక్క బాల భరద్వాజ్, కోశాధికారి కొలుపుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గజవెల్లి సారయ్యకు జాతీయ అవార్డు ప్రదానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హసన్ పర్తి మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన చిందు యక్షగాన వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ యక్షగాన కళాకారుడు గజవెల్లి సారయ్యకు సంక్రాంతి స్వర్ణ కంకణ కళా రత్న జాతీయ అవార్డు-2025 లభించింది. గజవెల్లి సారయ్య గత 40 సంవత్సరాల నుంచి చిందు యక్షగానం ద్వారా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి ప్రజల మెప్పును పొందారు. డీపీఆర్ఓ- ఆకాశవాణి, దూరదర్శన్ ద్వారా వేలాది ప్రదర్శనలు ఇచ్చారు. ఎన్నో సత్కారాలు, అవార్డులను పొందిన ఆయన దేవాదాయ ధర్మాదాయ శాఖ, సాంస్కృతిక శాఖ నుంచి 40 చిందు యక్షగాన బృందాలకు నెలకు ఒక ప్రోగ్రాం చొప్పున ప్రదర్శించే అవకాశాన్ని కల్పిస్తూ జీవనభృతిని కల్పిస్తున్నారు. అనేక రాష్ట్రాలలో ప్రదర్శనను సైతం నిర్వహించి ప్రేక్షకుల మన్ననలను పొందారు. తన సేవలను గుర్తించిన శ్రీ ఆర్యాని సకల కళావేదిక అధ్యక్షుడు, ఉత్తమ రచయిత డాక్టర్ దూడపాక శ్రీధర్ ఈ అవార్డుకు గజవెల్లి సారయ్యను ఎంపిక చేశారు. కరీంనగర్ ఫిలిం భవన్ లో వేద పండితుల చేతుల మీదుగా సంక్రాంతి కంకణ, కళా రత్న జాతీయ అవార్డును గజవెల్లి సారయ్యకు ప్రదానం చేశారు. ఈ అవార్డు రావడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని సారయ్య పేర్కొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రేపూరి నర్సయ్య ఇటీవల మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతుడి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండుబాటులో ఉంటానని, నర్సయ్య మరణం బాధాకరమని, కుటుంబ సభ్యులను సానుభూతి తెలిపారు. దయాకరరావు వెంట మాజీ జడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నేతలు పసుమర్తి సీతారాములు, పొనుగోటి సోమేశ్వర రావు, కౌన్సిలర్ ఎన్నామనేని శ్రీనివాస్ రావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ తొర్రూరు అధ్యక్షుడు మచ్చ సురేష్, మండల, గ్రామ నాయకులు తదితరులున్నారు.

# ఎమ్మెల్యే రేవూరికి ఘన స్వాగతం



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి శంషాబాద్ విమానాశ్రయంలో మండల కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజు, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, రాష్ట్ర యువజన నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, పరకాల యూత్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, ఆత్మకూర్ మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, యూత్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ కోమాకుల శ్రవణ్, ఆత్మకూర్ యూత్ ఉపాధ్యక్షులు మంగ రాజు, పరకాల యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# వృద్ధులు మానసిక ఒత్తిడికి, భావోద్వేగాలకు లోనుకావద్దు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** వృద్ధులు మానసిక ఒత్తిడికి, భావోద్వేగాలకు లోనుకావద్దని డాక్టర్ భరత్, డాక్టర్ రామకృష్ణ లు అన్నారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో వృద్ధులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం హోటల్ గ్రాండ్ గాయత్రి వరంగల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భరత్ ఎండి సైకియాట్రిస్ట్, డాక్టర్ రామకృష్ణ ఎండీ న్యూరాలజిస్ట్ లచే 50 మంది వృద్ధులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. వృద్ధులు నిత్యం ఎదుర్కొనే ఆందోళన, భయం, నిరాశ, కోపం, పగబట్టడం లాంటి రుగ్మతలను పోగొట్టుకోవాలని, ఒత్తిడులను అదుపులో ఉంచుకోవాలని, ఇంటిలో బయట వచ్చే పరిస్థితులను గమనించి, మనసును అదుపులో ఉంచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. పాల్గొన్నటువంటి సీనియర్ సిటిజన్స్ తమ తమ సందేహాలను సమస్యలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. గుడ్ గవర్నర్ అధ్యక్షుడు పుల్లూరు సుధాకర్ మాట్లాడుతూ విశిష్ట పౌరులు( వృద్ధులు)ఆత్మబలంతో ఉండాలని, చిన్న చిన్న అంశాలకు ఆందోళనలకు గురికాకుండా, ఆత్మ న్యూనతతో ఉండకూడదన్నారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు కాజీపేట పురుషోత్తం, సామాజిక వాది రావుల భాస్కరరావులు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అంతా కూడా మంచి ఆహారపు అలవాట్లు కలిగియుండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సీనియర్ సిటిజన్స్ మానసిక ఆరోగ్య అవగాహన వర్క్ షాపు పలు విధంగా తోడ్పడిందని, నిర్వహించిన సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కు, ఎల్పీజీ ఇండియాకు ధన్యవాదాలు తెలిపారు. అవగాహన వర్క్ షాప్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కోన్ రెడ్డి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్ సదానందం, సంయుక్త కార్యదర్శి ఏ.రాజేంద్రప్రసాద్, పంతంగి సరోజన, డి.రాజమౌళి, ఎస్. సత్యనారాయణ, జి.నరసింహా రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ ఏజ్ ఇండియా కోఆర్డినేటర్ రమేష్ పాల్గొన్నారు.

# డాటా ఎంట్రీ ఆపరేటర్లకు కనీస వేతనం చెల్లించాలి



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఆల్ డాటా ఎంట్రీ ఆపరేటర్స్ (డీఈఓ) సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, జీఓ నెంబర్ 60 ప్రకారం రూ.22750 వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీఎన్ హెచ్ ఎం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నర్సింహా, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రమణ్యం, రాఘవేంద్ర, వెంకటేష్, ప్రవీణ్, మహేష్, అనిత, సౌమిత్రి, మురళి, రాజశేఖర్, ప్రవీణ, రామకృష్ణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయి

## 31 డివిజన్ లో వార్డు సభ విజయవంతం

### కార్పొరేటర్ మామిండ్ల రాజు



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి దక్కుతాయని 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు అన్నారు. శుక్రవారం డివిజన్ లోని న్యూ శాయంపేటలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ కృష్ణ, పన్నులు విభాగం రెవెన్యూ ఇన్ స్పెక్టర్ రజినీతో కలిసి ప్రజా పాలన వార్డు సభ నిర్వహించారు. ఇందిరమ్మ అర్హులైన లిస్టును గోడలకు అతికించారు. అనంతరం అర్హులైన వారి నుంచి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో 31వ డివిజన్ లో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్, రేషన్ కార్డులు లేని వారి కొరకు రేషన్ కార్డుల మంజూరును ప్రభుత్వం ప్రకటించిందని, ఇప్పటికే అర్హులైన జాబితాను సిద్ధం చేసిందని, అర్హులు ఇంకా ఎవరైనా.. ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సుబేదారి సబ్ ఇన్స్పెక్టర్ ఫణి ,మున్సిపల్ కార్పొరేషన్ వార్డ్ ఆఫీసర్ లోకనాథం, బిల్ కలెక్టర్లు, రెవెన్యూ, మెప్మా, అగ్రికల్చర్, ఐసీడీఎస్, ఆర్పీలు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టు

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గ్రామసభల్లో గొడవలు సృష్టిస్తే ఊరుకోం

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అంబాల రాజు



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** హుజురాబాద్ శాసనసభ్యుడు కౌశిక్ రెడ్డి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి రూ.1000 కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి గొప్పగా అభివృద్ధి చేస్తానని మాటను విస్మరించి శుక్రవారం హనుమకొండ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్నివిమర్శించడం తగదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంబాల రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అంబాల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సరం కాలంలోనే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, భారీ నీటిపారుదల శాఖ, కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికీ అందుతున్నాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో బూటకపు హామీలతో పబ్బంగడిపిందని విమర్శించారు. ఇప్పటికైనా హుజురాబాద్ శాసనసభ్యుడు కౌశిక్ రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి రూ.1000 కోట్ల నిధులను తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని డిమాండ్ చేశారు. అంతేగానీ, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని అబాసు పాలు చేసి గొడవలు సృష్టించి ఐదు సంవత్సరాలు కాలం వెళ్లదీయాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు.

# అర్హులకు ఇండ్లు కేటాయించాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ వ్యక్తులే అధికంగా ఉన్నారని భాజపా మండలాధ్యక్షుడు గణేష్ నాయక్ అన్నారు. భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో శ్రీనివాస్ నాయక్ కు వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టారాజ్యంగా వారికి నచ్చిన వ్యక్తులకే ఇందిరమ్మ గృహాలు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇండ్ల కేటాయింపుల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం (PMAY)ద్వారా భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వ వాటానే అధికంగా ఉన్నదున మండలంలోని ప్రతి గ్రామంలో ఇండ్ల కేటాయింపులో భాజపా నాయకులకు విజ్ఞప్తిని పరిశీలనలోనికి తీసుకొని వారు సూచించిన అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలని వినతి పత్రం పెర్కొన్నారు.

# రేపు మానుకోటలో సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

- బహిరంగ సభకు హాజరుకానున్న ఎమ్మెల్యేలు, ఎంపీ, పార్టీ రాష్ట్ర, జిల్లా నేతలు
- సీపీఐ జిల్లా కార్యదర్శి బి.అజయ్ సారథి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** నేడు సీపీఐ జిల్లా కార్యాలయం వీరభవన్ లో సీపీఐ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.అజయ్ సారథి హాజరై మాట్లాడారు. రేపు మానుకోట జిల్లా కేంద్రంలో సీపీఐ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా భారీ బహిరంగ సభను మూడు కోట్ల జంక్షన్ లో నిర్వహించ తలపెట్టామని తెలిపారు. మొదట స్థానిక ముత్యాలమ్మ గుడి నుంచి భారీ ర్యాలీ అనంతరం సభ నిర్వహిస్తారని చెప్పారు. ఈ బహిరంగ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ మానుకోట ఎంపీ బలరాం నాయక్, చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర జిల్లా నేతలు పాల్గొంటారని తెలిపారు. దేశంలో వంద సంవత్సరాలు కలిగిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. స్వాతంత్రోద్యమంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వేలాది మందిని అమరులైన పార్టీ సీపీఐ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు మానుకోట తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ రావు విగ్రహ ఆవిష్కరణ, సాయుధ పోరాట స్ఫూర్తి చిహ్నం ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఈ ప్రాంతంలోని పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, నిర్మాణ కమిటీ కన్వీనర్ బి.అజయ్ సారధి రెడ్డి, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగ చారి, తండ సందీప్, కేదాసు రమేష్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికే గ్రామసభలు



**వరంగల్ వాయిస్, దామెర :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ధి పొందడానికి మాత్రమే గ్రామ సభలు నిర్వహిస్తున్నారని, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడానికి కాదని బీజేపీ దామెర మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్ విమర్శించారు. సర్పంచులు లేని గ్రామసభను ఎందుకు నడుపుతున్నారని ప్రజలు అడుగుతున్నారని దుయ్యబట్టారు. రైతు భరోసాలో వ్యవసాయేతర భూములను, బీడు భూములను, నాలా కన్వర్షన్ భూములను సర్వే చేసి తీసివేయాలని డిమండ్ చేశారు. నిన్నటి గ్రామ సభలో ప్రకటించిన లిస్ట్ లో కొన్ని నాలో కన్వర్షన్ భూములు కూడా ఉన్నాయని ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో సగానికి పైగా భూమి ఉన్న వారి పేర్లు వచ్చాయి. అర్హులైన వారికి ఆత్మీయ భరోసా సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పేర్ల జాబితాను గ్రామ శాఖ గ్రామసభలో ప్రకటించకపోవడం ఎన్నో అనుమానాలకు దారితీస్తుందన్నారు. మండలంలోని అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని, లేకుంటే అర్హులైన వారితో నిరసన కార్యక్రమాలు చేయడానికి భారతీయ జనతా పార్టీ ముందుంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రైతుల ఆకలి తీర్చేందుకే సద్దిమూట

## ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినా.... 21 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రుణ విముక్తి కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని ప్రభుత్వ విప్ డాక్టర్.రామచంద్రు నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో మిర్చి కొనుగోలు, రూ. 5 రూపాయల భోజనం (సద్దిమూట)లను ఎమ్మెల్యే మురళీ నాయక్, మార్కెట్ చైర్మన్ సుధాకర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ కౌలు రైతులను ఆదుకునేందుకు ఈ నెల 26 నుంచి ఇందిరమ్మ రైతు భరోసాను ప్రారంభిస్తున్నామని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు అన్నం పెట్టాలని సంకల్పించి రూ. 5లకే రైతులకు సద్దిమూట కార్యక్రమం ద్వార భోజన వసతి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే, వ్యవసాయ మార్కెట్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మార్కెట్ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా ముగిసిన పోలీస్ వార్షిక క్రీడలు

- విజేతలకు బహుమతుల ప్రదానం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీస్ వార్షిక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్– 2025 గురువారం సాయంత్రం ఘనంగా ముగిసింది. మూడు రోజుల పాటు నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగింపు వేడుకలకు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథులుగా డీఎఫ్ఓ విశాల్, అడిషనల్ కలెక్టర్ లెనిన్ హాజరయ్యారు. జిల్లా సాయుధ బలగాల టీం, ఆల్ వింగ్స్ హెడ్ క్వార్టర్స్ టీం ఫైనల్ టాగ్ ఆఫ్ వార్ పోటీలను ఆసక్తిగా తిలకించారు. టాగ్ ఆఫ్ వార్ ఫైనల్ లో సాయుధ టీం విజయం సాధించారు. అనంతరం పోలీసు క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ కు ప్రతీకగా సూచించే పోలీస్ క్రీడా పతకాన్నిక్రీడాకారులు అందించారు. పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో విజేతలుగా నిలిచిన విజేతలకు, జట్లకు ట్రోఫీలు, మెడల్స్, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులలో పోలీసింగ్ అనేది చాలా సవాల్ తో కూడినదని, అలాంటి చాలెంజ్ లను సమర్ధవంతంగా ఎదుర్కొని, ప్రజలకు మెరుగైన సేవలు అందిచాలంటే శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వం కలిగి వుండటం పోలీసు సిబ్బందికి చాలా కీలకమన్నారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ సారథ్యంలో పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025 పండుగ వాతావరణంలో కొనసాగిందని దానికి నేను ముఖ్య అతిథిగా రావడం చాలా ఆనందం గా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులకు మానసిక ఒత్తిడిని తగ్గించి వారిలో క్రీడా స్ఫూర్తిని కల్పించేందుకు స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించినట్లు తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని, తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారని అన్నారు. క్రీడలు విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు, పోలీసు అధికారులను అభినందించారు. ఈ క్రీడల్లో కబడ్డీ, వాలీబాల్, టగఫ్ వార్, క్రికెట్, షటిల్ బాట్మింటన్, షాట్ పుట్, డిస్క్ త్రో, హైజంప్, లాంగ్ జంప్, రన్నింగ్ 100 మీటర్స్, 200 మీటర్స్, 400 మీటర్స్, 800 మీటర్స్, 1500 మీటర్స్, 4×100 మీటర్స్ రిలే, 4×400 మీటర్స్ రిలే తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. మహిళా పోలీస్ లు కూడా ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.





గడ్డం
కేశవమూర్తి




# బహుజనుల సేవకుడు..
# బెజ్జంకి పూర్ణాచారి




- ప్రజలకు నిరంతర సేవ ..
- సంపాదన కాదు.. సేవే ముఖ్యం
- బలహీనవర్గాల అభ్యున్నతే ధ్యేయం
- ప్రధాని నరేంద్రమోదీ స్ఫూర్తితో ప్రజాసేవ
- వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు..

ప్రజాసేవే ఆయన నైజం.. నిత్యం ప్రజల మధ్య ఉండడమే కర్తవ్యం.. తను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉంటారు.. బహుజనుల సంక్షేమానికి నిత్యం పరితపిస్తారు. ఆయనే ..బీజేపీ ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణాచారి. పోరాటాల గడ్డ పరకాలకు చెందిన పూర్ణాచారి ప్రస్తుతం మున్సిపల్ తొమ్మిదో వార్డు కౌన్సిలర్‌గా పట్టణ ప్రజలకు సేవలందిస్తున్నారు. ప్రధాని నరేంద్రమోదీ స్ఫూర్తితో వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. సమాజంలోని అత్యధికులుగా ఉన్న బలహీవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారు. ప్రజాప్రతినిధిగా తన పరిధిలో అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.

## కుటుంబ నేపథ్యం.. విద్యాభ్యాసం

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన బెజ్జంకి సులోచన, ధనుంజయ దంపతులకు 1987 మే 4న పూర్ణచారి జన్మించారు. 2012లో వరంగల్ కాశిబుగ్గకు చెందిన బంధువుల అమ్మాయి వాణిశ్రీని వివాహం చేసుకున్నారు. వీరికి మనిసాయి, మేదశ్రీ కవల పిల్లలు. పూర్ణాచారి.. ప్రాథమిక, హైస్కూల్ విద్యను నేరేడుపల్లిలో, ఇంటర్మీడియట్ ను హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభ్యసించారు. పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ డిగ్రీ పూర్తి చేశారు. చదువు సంధ్యలతో పాటు ఆటపాటల్లోను పూర్ణాచారికి ప్రావీణ్యం ఉంది.

## వ్యాపారంలో దిట్ట..

పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ గోల్డ్ షాప్ యజమాని తంగేళ్లపల్లి సదానందం వద్ద బంగారు, వెండి నగల వ్యాపారంలో పూర్ణాచారి మెలకువలు నేర్చుకున్నారు. వారి షాపులో గుమస్తాగా పనిచేస్తూ వ్యాపారంలో అనుభవం గడించిన తర్వాత 2010లో పరకాల అంగడి బజారులో పూర్ణ జువెలర్స్ దుకాణాన్ని స్థాపించారు. అనతి కాలంలోనే కస్టమర్లతో మమేకమై షాపును అన్ని విధాల తీర్చిదిద్దారు. వినియోగదారులకు అందమైన, మన్నికైన ఆభరణాలు సకాలంలో అందిస్తూ ప్రజాభిమానాన్నిచూరగొన్నారు. పరకాలలో పూర్ణ జ్యువెలర్స్ అంటే అందరికీ ఒక బ్రాండ్ గా దానిని తీర్చిదిద్దారు.

## రాజకీయ ప్రస్థానం..

విద్యార్థి దశ నుంచే పూర్ణాచారి ఆర్ఎస్ఎస్ భావాలు కలిగి ఉన్నారు. ఓవైపు వ్యాపారం చేస్తూనే, భారతీయ జనతా పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఈ క్రమంలో పరకాల మున్సిపాలిటీ తొమ్మిదో వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ కోడూరు మల్లేశం ఆకస్మికంగా మరణించడంతో ఆ వార్డుకు ఉప ఎన్నిక వచ్చింది. 2021 మే 3న జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పూర్ణాచారి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొంది రికార్డ్ సృష్టించారు. పరకాల ఎమ్మెల్యే, మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, 20 మంది కౌన్సిలర్లు, ఇతర ప్రభుత్వ సంస్థల చైర్మన్లు అందరూ ఒక్కటైనా, ఆయన అధికార పార్టీ అభ్యర్థి చిదురాల దేవేందర్ పై విజయం సాధించారు. తాను సంపాదన కోసం కాదు.. ప్రజలకు సేవ చేయడం కోసం రాజకీయాలలోకి వచ్చానని.. జైశ్రీరామ్ అంటూ పూర్ణాచారి చేసిన నినాదాలు ఫలించి రికార్డుల మోత మోగించింది. భారతీయ జనతా పార్టీ కూడా ఆయనకు పార్టీలో అనేక అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించింది. పరకాల తొమ్మిదో వార్డ్ ప్రగతికి నిత్యం పాటుపడడంతో పాటు, సేవాస్ఫూర్తితో ముందుకెళుతున్న పూర్ణాచారి 2022లో బీజేపీ ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పదవిని చేపట్టారు. ఆయన సమర్థత, పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్న తీరును మెచ్చిన అధిష్టానం 2024 జనవరి మాసంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఆయనకు అప్పగించింది. పార్టీ పటిష్టతకు నిరంతరం పనిచేస్తున్న బెజ్జంకి పూర్ణాచారి రానున్న రోజుల్లో పరకాల గడ్డపై బీజేపీ జెండా ఎగర వేసేందుకు ఆరాటపడుతున్నారు.

## ప్రజలతో మమేకం..

పదవి ఎంత చిన్నదైనా, దాన్ని పెద్ద బాధ్యతగా చేసేవారు కొందరే ఉంటారు. ఆలోచన బలంగా ఉండాలే గాని లక్ష్యసాధన దిశగా సాగే ప్రయాణంలో ఎన్ని కష్టాలు ఎదురొచ్చినా, వాటిని ఇష్టంగా స్వీకరిస్తూనే విజయం సాధించవచ్చని నిరూపించారు పరకాల మున్సిపాలిటీ తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి. ప్రతిరోజు అతను ప్రాతినిధ్యం వహించే వార్డులో కలియ తిరుగుతూ ప్రజల కష్టసుఖాల్లో భాగం పంచుకున్నారు. కాలనీవాసుల సమాచారం కోసం సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. భారీ వర్షాలు కురిసిన సమయంలో శ్రీనివాస కాలనీ ప్రజలకు బియ్యం, ఉప్పు, పప్పులతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పాల ప్యాకెట్లు, భోజనాలు సమకూర్చారు. వివిధ కారణాలతో మృతి చెందిన వారికి, ప్రమాదాల్లో గాయపడి అనారోగ్యం పాలైన వారికి ఆర్థిక సహాయం చేశారు. అలాగే క్రీడాకారులకు చేతనైన సహాయం చేశారు. దైవభక్తి మెండుగా కలిగిన పూర్ణాచారి శ్రీ భక్తాంజనేయ స్వామి టెంపుల్ లో స్వామివారి కల్యాణానికి పుస్తెలు, మట్టెలు అందజేశారు. దామెర చెరువు మత్తడి, కాలువ నిర్మాణం, పరకాల బస్టాండ్ నుంచి ఆర్టీసీ డిపో వరకు డ్రైనేజీ నిర్మాణానికి కృషి చేశారు. ప్రధాన రహదారిలో సెంట్రల్ లైటింగ్, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. మొత్తం రూ.13 కోట్ల నిధులను మంజూరు చేయించి తమ సమర్థత చాటుకున్నారు. విశ్వకర్మలు, విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ కౌశల్ సన్మాన్ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. డబ్బు సంపాదించడం కాదు.. ప్రజలకు సేవ చేయడం ముఖ్యమని భావించే పూర్ణాచారి.. అందరూ బాగుండాలి.. అందులో నేనుండాలి అంటారు.






26న పదవీ విరమణ సందర్భంగా
వరంగల్ వాయిస్ ప్రత్యేక కథనం





# తల్లుల సన్నిధిలో అక్కలు

- సంప్రదాయపద్ధతిలో స్వాగతం పలికిన పూజారులు
- సమ్మక్క-సారలమ్మలకు మొక్కులు చెల్లించిన మంత్రులు సీతక్క, సురేఖ

**వరంగల్ వాయిస్, ములుగు :** తాడ్వాయి మండలంలోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను శుక్రవారం రాష్ట్ర పంచాయతి రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపీ బలరాంనాయక్ తదితరులు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, ఎండోమెంట్ అధికారులు వారికి సన్నాయి, డోలువాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం అమ్మవార్ల మొక్కులు చెల్లించుకున్న మంత్రులు అధికారులతో త్వరలో ప్రారంభం కానున్న మినీ మేడారం జాతరపై చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. పెద్ద ఎత్తున తరలి రానున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కావాల్సిన అన్ని చర్యలు చేపట్టాలన్నారు.




### తహసిల్దార్ కార్యాలయం ప్రారంభం..

ములుగు జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్లంపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో తహసీల్దారు కార్యాలయాన్ని రాష్ట్ర పంచాయతి రాజ్ శాఖ మంత్రి సీతక్క, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ సంయుక్తంగా ప్రారంభించారు. అంతకుముందు రూ.33 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంను వారు ప్రారంభించారు. ములుగు మండల పరిధిలోని మల్లంపల్లి, రామచంద్రాపురం, భూపాల్నగర్, మహ్మద్ గౌస్ పల్లి దేవనగర్, శ్రీనగర్, శివతండా, ముద్దునూరు తండా, గుర్తూరు తండా, కొడిశలకుంట పంచాయతీలను కలిపి నూతనంగా మల్లంపల్లి మండలం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్., డీఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, అదనపు కలెక్టర్ సీహెచ్.మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ములుగు పీఏసీఎస్ చైర్మన్ బొక్కా సత్తిరెడ్డి, ప్యాక్స్ ములుగు వైస్ చైర్మన్ మర్రి రాజు యాదవ్, డీసీఓ సర్దార్ సింగ్, తహసిల్దార్ విజయ భాస్కర్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







# బాలికలను ఎదగనిద్దాం..

## వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి

### దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆడపిల్లలను ప్రోత్సహించాలని, బాలికలను సమాజంలో ఎదగనివ్వాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ పేర్కొన్నారు. జాతీయ బాలిక దినోత్సవం, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బల్దియా పరిధిలోని 41వ డివిజన్ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్య రాణి, కార్పొరేటర్ పోశాల పద్మలతో కలసి మంత్రి సురేఖ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం కొండ సురేఖ ఆడపిల్లలను రక్షించాలని ప్రతిజ్ఞ చేయించి, భేటీ బచావో బేటి పడావో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలికలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం భేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని తీసుకొచ్చి పదేళ్లు పూర్తి చేసుకుందన్నారు. బాలికల్లో ఏకాగ్రత, సమన్వయం, పోటీతత్వం ఉంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. అర్ధరాత్రి ఆడపిల్ల స్వేచ్ఛగా తిరిగితేనే స్వాతంత్ర్యం వచ్చినట్టు అంటూ గాంధీ తెలిపారన్నారు. నేడు అమ్మాయిలకు భద్రత కరువైందన్నారు. వయసుతో సంబంధం లేకుండా అమ్మాయిలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. ఆడ పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మొబైల్ ఫోన్లతో మంచి కంటే చెడు ఎక్కువ ఉందన్నారు. అందుకే అమ్మాయిలు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. బాలికలు ఇష్టపడి చదివి తల్లితండ్రుల ఆశయాలను సాకారం చేస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించి భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

### ప్రమాదాలను అరికట్టాలి..

వాహనాలు నడిపే సమయంలో ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని మంత్రి సురేఖ సూచించారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వారి కుటుంబాలకు తీరని నష్టం జరుగుతోందన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ విజయలక్ష్మి, డీడబ్ల్యూఓ రాజమణి, డీఈఓ జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఎంపీఐ జయపాల్ రెడ్డి, బల్దియా అదనపు కమిషనర్ జోనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# నేను బచ్చా అయితే.. నువ్వు లుచ్చానా..!

## రేవూరిపై మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఫైర్

## అంబేద్కర్ సెంటర్ లో తేల్చుకుందామంటూ సవాల్

**వరంగల్ వాయిస్, పరకాల :** నేను బచ్చా అయితే.. నువ్వు లుచ్చావా అంటూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ మాటలను నమ్మి ప్రజలు అవకాశం ఇస్తే ఏడాదికే ఐదేండ్లలో రావాల్సినంత వ్యతిరేకతను వారు మూటకట్టుకున్నారంటూ ఘాటుగా విమర్శించారు. ఎక్కడైనా ప్రజలు ఇబ్బందులు పడతారు..కష్టపడతారు కానీ కాంగ్రెస్ పాలనలో ఆ పార్టీకి చెందిన నేతలు..కార్యకర్తలే ప్రభుత్వానికి ఎదురుతిరుగుతున్నారన్నారు. ప్రజలతో పాటు అధికార పార్టీ నేతలు పడుతున్న ఇబ్బందులను చూసే మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు శుక్రవారం ధర్మారెడ్డి ప్రకటించారు. ప్రజాపాలనలో 76 ప్రశ్నలతో ఇంటింటికి తిరిగి సర్వే చేశారు. ఇప్పుడేమో మళ్లీ గ్రామసభల పేరుతో దరఖాస్తులు తీసుకోవడంపై ప్రజలు గ్రామాల్లో ఎదురుతిరుగుతున్నారు. అప్పుడేమో ఇండ్లు ఉన్నాయా..బర్రెలు ఉన్నాయా ..బండి ఉందా.. మీ ఆస్తులెన్ని అని లెక్కలు తీసుకొని ఇప్పుడు మళ్లీ ఎందుకు ఇందిరమ్మ ఇండ్లకు..రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకుంటున్నారో అధికార పార్టీ నేతలే చెప్పాలని డిమాండ్ చేశారు. మేము పదేండ్లు గ్రామాల్లో తిరిగాం.. ప్రజలు మమ్మల్ని ఏనాడూ ప్రశ్నించలేదు. ఇప్పుడు ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలే ఈ ప్రభుత్వానికి ఎదురుతిరుగుతున్నారని దుయ్యబట్టారు. గ్రామ సభల్లో ఎమ్మెల్యేలు ఎందుకు పాల్గొనడంలేదని ధర్మారెడ్డి ప్రశ్నించారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను చూసి భయపడుతున్నారన్నారు. పరకాల ఎమ్మెల్యే గ్రామ సభలు వదిలేసి అమెరికా వెళ్తున్నాడు.. వస్తున్నాడు కానీ జనాల్లోకి మాత్రం వెళ్లలేకపోతున్నాడన్నారు. మేము పరకాల నియోజకవర్గంలో 3,000 ఇండ్లు ఇచ్చామని గుర్తు చేశారు. అర్హులైన వారు ఏ పార్టీ అని చూడకుండా అందరికిచ్చామన్నారు. నేడువరంగల్ లో ఓ ఎమ్మెల్యే మాట్లాడుతూ మా పార్టీ నేతలకు.. కార్యకర్తలకు ఇండ్లు ఇస్తామంటూ బహిరంగంగానే ప్రకటన చేస్తున్నాడన్నారు. అర్హులందరూ హైకోర్టుకెళ్తే కోర్టు ప్రభుత్వంపై మొట్టికాయలు వేస్తూ వాళ్లకి ఇండ్లను ఇవ్వమని ఆదేశించిందన్నారు. అయిన తీరు మార్చుకోకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రైతుబంధును బొందపెట్టాడు.. రైతుభరోసాకు రాం రాం చెప్పారన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి తూతూ మంత్రంగా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసి మిగతా హామీలు మరిచారన్నారు. పరకాలలో ఎమ్మెల్యే ఈ ఏడాదిలో ఎన్ని నిధులు తెచ్చారో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నేను గతంలో తీసుకొచ్చిన వంద పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను కాంగ్రెస్ పెద్దలు నిలిపివేశారని ఆరోపించారు. పరకాలలో మంజూరు చేయించిన రోడ్లను అడ్డుకొని పనులు రద్దు చేశారన్నారు. నేను పనులు ప్రారంభిస్తూ ఏర్పాటు చేసిన శిలఫలకాలను ధ్వంసం చేయడం నాయకుడి లక్షణమా అంటూ ప్రశ్నించారు. నేను చేసిన సంక్షేమాభివృద్ధి పనులకు ఉన్న శిలఫలకాలని పగలకొట్టిస్తూ నన్ను బచ్చేగాడని ఎమ్మెల్యే అంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్మొంటే అంబేద్కర్ విగ్రహం దగ్గరకు రా..బచ్చగాడు ఎవరూ..లుచ్చగాడు ఎవరో తేల్చుకుందాం.. అంటూ సవాల్ విసిరారు. ఎమ్మెల్యేకు దమ్మొంటే సంవత్సర కాలంలో పరకాల నియోజకవర్గంలో నీ మార్క్ ఏంటో ప్రజలకు చెప్పాలన్నారు. కళ్యాణలక్ష్మీలో లంచాలు తీసుకుంటున్నారు.. రేషన్ కార్డుల మంజూరుకోసం అడుగుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ మార్కెట్ చైర్మన్లు, సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, పరకాల, నడికుడ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com